## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఎ. రామలింగేశ్వరావు

## సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.4/2015

**ఉత్తర్వు:**

పిటిషనరు తరపున న్యాయవాది, ప్రతివాదుల తరపున న్యాయవాది వాదనలను వినినాము.

2. స్పెషల్ జడ్జి ఫర్ ట్రయల్ ఆఫ్ కేసెస్ ఎస్.సిస్ మరియు ఎస్ టిస్ (పిఓఎ) యాక్ట్–కమ్–X అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, తూర్పు గోదావారి, రాజమండ్రి (క్లుప్తంగా, ట్రయల్ కోర్టు)లోని ఓ.ఎస్.సంఖ్య.94/2010లో ఈ పిటిషనర్ వాదిగా నున్నాడు.ప్లేయింట్ షెడ్యూల్ ఆస్తులలోని 1,2 మరియు 8 అంశాలను మూడు సమాన వాటలుగా విభజించి, అట్టి దానిలో ఒక వాటాను, మరియు ప్లైంట్ షెడ్యూల్ ఆస్తులలోని 1 నుండి 7 అంశాలను (ఎ మరియు బి) ఎనిమిది సమాన భాగాలుగా విభజించి, అట్టి దానిలో 1/24 వ వంతును పిటిషనరుకు కేటాయించవలెననియు, మరియు తక్కిన ఉపశమనముల కొరకునూ ఈ సూటును దాఖలు చేసెను.

3. తేది.23/09/2011న, ఐ.ఎ.నెం.133/2011 లో విచారణ *కోర్టు యధాస్థితి*(స్టేటస్ కో) ఉత్తర్వు జారీ చేసింది. తేదీ. 30/07/2012 నాటి ఒక విక్రయ దస్తావేజు ద్వారా యధాస్థితిని ఉత్తర్వును ఉల్లంఘించి ఖాళీ స్థలమగు 233 చదరపు గజాల విస్తీర్ణాన్ని ఐదవ ప్రతివాది (దీనిలో మొదటి ప్రతివాది) విక్రయించాదని ఆరోపించడమైనది. ఈ *పరిస్థితులలో, విచారణ*కోర్టు ఉత్తర్వులను బుద్ధి పూర్వకంగా మారినందుకు ఐదవ ప్రతివాదిపై చర్యను తీసుకోవడం కోసం ఐ.ఎ.నెంబరు.512/2013ను పిటిషనరు దాఖలు చేసెను. ఈ క్రింది ఉత్తర్వు విచారణ కోర్టు సదరు పిటిషనును పరిష్కరించెను .

“ఈ పిటిషన్ కు సంబంధించిన దావాలో సాక్ష్యాలను నిరూపించవచ్చును.ఇరు పార్టీల హక్కులకు పక్షపాతం లేకుండా,పిటిషన్ ను పరిష్కరించిరి.”

4. సవాలు చేసిన ఉత్తర్వులో పేర్కొన్న కారణాలు కాకుండా, కొంత హేయబదమైన ఉత్తర్వును విచారణ కోర్టు జారీ చేయవలసినది.యధాస్థితి ఉత్తర్వుల ఉల్లంఘనకు సంబంధించి,రుజువును నిరూపించడంపై

పార్టీల హక్కులు వారికే స్వచ్ఛందముగా విడిచి పెట్టిరని ఈ కోర్టు అభిప్రాయం. అదే విషయం దృష్ట్యా, యధాస్థితి ఉత్తర్వు ఉల్లంఘనకు సంబంధించి ప్రధాన వ్యాజ్యంలో సాక్ష్యం నిరూపించడానికి *పిటిషనరును* స్వచ్ఛందముగా విడిచి పెట్టబడినది మరియు దానిని ట్రయల్ కోర్టు ఆమోదించవలెను. ప్రధాన వ్యాజ్యంలో 23-09-2011 తేదీన మంజూరు చేయబడిన యధాస్థితిని ఉత్తర్వు ఉల్లంఘన జరిగిందని కనుగొంటే *సముచిత ఉత్తర్వులను*విచారణ కోర్టు జారీ చేయవలెను.

5. పై విషయ పరిశీలనతో, ప్రారంభ దశలోనే సివిల్ రివిజన్ పిటిషన్ ను పరిష్కరించడమైనది.ఏమైనా, ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

**న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు**

**తేదీ: 02.11.2015టిజేఎంఆర్**